teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 75 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 20 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

అత్యంత అరుదైన "బ్లూ కలర్" మష్రూమ్


05



## గణేష్ ఉత్సవాల
# హంగామా షురూ
## జోరందుకున్న వినాయక విగ్రహాల విక్రయాలు

చవితికి 25,000 మంది
పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
సుప్రీం కోర్టు మార్గదర్శకాల
మేర నిమజ్జనం నిర్వహించాలి
డీజీపీ జితేందర్ వెల్లడి

మరికొద్ది రోజుల్లో హైదరాబాద్ నగరంలోని గల్లీ గల్లీలో వినాయక ఉత్సవాల సందడి మొదలవనుంది. ఈనెల 27 జరగనున్న వినాయక చవితితో నగరంలో గణేష్ ఉత్సవాల హంగామా షురూ కానుంది. కాగా గత మూడు వారాల నుంచే పాతబస్తీతోపాటు అనేక ప్రాంతాల్లో తయారవుతున్న వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి.



## మరోసారి హీటెక్కిన జాతీయ రాజకీయాలు


ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం కోసం పోటాపోటి
వ్యూహాలు రచిస్తున్న ఎన్డీఏ, ఇండియా కూటమి



న్యూ ఢిల్లీ, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): జాతీయ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఎన్డీఏ, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం కోసం పావులు కదుపుతున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే

మిగతా 2 లో







# ఆన్ లైన్ బెట్టింగ్ ఇకపై తీవ్ర నేరం

ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష, భారీ జరిమానాలు
ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు చెక్
ఈ మేరకుబిల్లును రూపొందించినట్లు కేంద్రం వెల్లడి

న్యూ ఢిల్లీ, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు కేంద్రం

మిగతా 2 లో

## కాళేశ్వరం రిపోర్ట్‌పై హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్

కమిషన్ రిపోర్టు తప్పుల తడకగా ఉంది
నివేదికను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు
ప్రభుత్వానికి కావాల్సిందే నివేదికలో ఉందని ఆరోపణ


02


## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించాలి

విద్యుత్ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష
ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


02

## యాదగిరిగుట్ట చరిత్రలో మరో మైలురాయి

దేశంలోనే ఎనర్జీ ఆడిట్ చేసిన తొలి ఆలయంగా గుర్తింపు
ఎక్స్ వేదికగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి


02

## యూరియా కేటాయింపునకు అంగీకరించిన కేంద్రం

తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల కేటాయింపునకు హామీ
యూరియా తరలించాలని ఆదేశాలు జారీ
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన
వారంలో తెలంగాణకు యూరియా : మంత్రి స్పష్టం


02

## ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు





## రామంతాపూర్ ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ

పరిహారంపై ప్రభుత్వాన్ని నివేదిక కోరిన హెచ్ఆర్సీ
ఈనెల ఆగష్టు 22లోపు నివేదిక సమర్పించాలని నోటీసులు

హైదరాబాద్, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని రామంతాపూర్ ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటనను సీరియస్‌గా తీసుకున్నది. ఘటనకు కారణాలు, బాధిత

మిగతా 2 లో

## క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కేటీఆర్ ఫైర్

వారంలోనే రెండు దారుణమైన నేరాలు
ప్రజలకు భయం కాదు, రక్షణ కావాలి
కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ట్వీట్
రాష్ట్రంలో పెరుగుతున్న నేరాల రేటుపై కేటీఆర్ ఆందోళన

02





## బ్లడ్ మనీపై ఉత్కంఠ

సేవ్ నిమిష ప్రియ అంటూ కేఏపాల్ ఉద్యమం
బ్లడ్ మనీ కోసం కేఏ పాల్ విరాళాల సేకరణ
కాపాడేందుకు చొరవ తీసుకున్న పాల్
నిమిషా ప్రియ ప్రాణాలు కాపాడటానికి 8.3 కోట్లు అవసరం
సెప్టెంబర్ 20నాటికి 1 మిలియన్ డాలర్లు సేకరణ లక్ష్యం
బాధిత కుటుంబానికి కేఏ పాల్ విజ్ఞప్తి
దయచేసి కరుణ చూపండి అంటూ లేఖ ద్వారా విజ్ఞప్తి
నిమిషా ప్రియ అప్పీల్‌ను స్వీకరించిన సుప్రీంకోర్టు
ఆగస్టు 22కు విచారణ వాయిదా

02





## మహిళా భద్రత, జైలు సంస్కరణలపై కేంద్రం దృష్టి

సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద 8 నగరాల్లో మహిళల భద్రత
2,840 కోట్లతో సీసీటీవీలు,
పింక్ టాయిలెట్లు ఏర్పాటు
వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి లక్ష్యం
బండి సంజయ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష

.. వివరాలు 5లో



## జీఎస్టీపై కేటీఆర్ బహిరంగ లేఖ

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి
చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్

.. వివరాలు 5లో

# షురూ కానున్న గణేష్ ఉత్సవాల హంగామా

హైదరాబాద్, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): మరికొద్ది రోజుల్లో హైదరాబాద్ నగరంలోని గల్లీ గల్లీలో వినాయక ఉత్సవాల సందడి మొదలవనుంది. ఈనెల 27 జరగనున్న వినాయక చవితితో నగరంలో గణేష్ ఉత్సవాల హంగామా షురూ కానుంది. కాగా గత మూడు వారాల నుంచే పాతబస్తీతోపాటు అనేక ప్రాంతాల్లో తయారవుతున్న వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి. నగరంలో ప్రతిరోజూ కొన్ని వందల విగ్రహాల విక్రయాలు జరుగుతుండగా వాటిని తరలిస్తూ గణేష్ ఉత్సవాల సందడిని ముందే తీసుకు వస్తున్నారు. కాగా మంగళవారం హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాల సన్నాహాల నిర్వహన కోసం డీజీపీ జితేందర్, భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణేష్ సమితి ప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, సమన్వయంతో జరగాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా 25,000 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, వర్షాల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సంవత్సరం ఉత్సవాలు ఆగస్టు 27న ప్రారంభమై, సెప్టెంబర్ 17న ముగుస్తాయి. వర్షాల కారణంగా రోడ్లు, నిమజ్జన పాయింట్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు సహకరించాలని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులను కోరారు. అదనంగా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ 160 స్పెషల్ యాక్షన్ టీమ్‌లను సిద్ధం చేసినట్లు, అంబులెన్స్‌లు, ఫైర్ బ్రిగేడ్‌లు, మొబైల్ టాయిలెట్స్, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ కూటమి దుర్వినియోగం చేస్తోందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న ఇండియా కూటమి ఒకవైపు రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరోవైపు ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ పడుతున్నాయని చెప్పారు. ఈ ఎన్నికను అందరూ విచక్షణతో గమనించాలని కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగు వాడిపై ఉందని అన్నారు. పీవీ నరసింహా రావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, జనసేన, ఎంఐఎం పార్టీలు అన్నీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్, జగన్‌లు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని మనందరం ఒక్కటే అనే నిదానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం అని అన్నారు. సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు కాదు రాజ్యాంగ పరిరక్షకుడిలా పనిచేస్తాడని చెప్పారు. గతంలో నంద్యాల నుంచి పీవీ నరసింహా రావు పోటీ చేస్తే ఎన్టీఆర్ సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా సుదర్శన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీదా ఉందని అన్నారు.

## విద్యుత్ స్తంబాలపై కేబుల్ వైర్లను తొలగించాలి

హైదరాబాద్, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): విద్యుత్ స్తంబాలపై ఉన్న కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ వైర్లు తగిలి రామాంతపూర్ లో ఆరుగురు మృతి చెందిన ఘటన మరువక ముందే హైదరాబాద్ పాతబస్తీలోని బండ్లగూడ రోడ్డు వద్ద గణేష్ విగ్రహాన్ని మండపానికి తరలిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందారు. రామాంతపూర్ ఘటన జరగక ముందే మరో ఘటనలో ఇద్దరు చనిపోయిన నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహిచారు. స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించడంతో పాటు అనుమతులు లేని విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. వైర్లు తొలగింపుకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదని కేబుల్ వైర్ల మూలంగా ప్రజల ప్రణాలు పోతున్నాయన్నారు.

**కేబుల్ తొలగింపు షురూ:**

విద్యుత్ స్తంభాలపై వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపును టీజీఎస్పీడీసీఎల్ బృందాలు మొదలు పెట్టాయి. దీంతో నగరంలో పలు చోట్ల ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడినట్లు నెటిజన్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రస్తుతం చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ లో పని చేస్తున్నందున ఉన్నపలంగా ఇలా కేబుల్స్ కట్ చేయడం ద్వారా ఇబ్బందులు తలెత్తుతాయని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అన్ని శాఖలు సన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని నగర వాసులు కోరుతున్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు

### ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం



హైదరాబాద్, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): ఫోటోగ్రఫీ అభిరుచి అందరికీ రాదు. మంచి నైపుణ్యం ఉండాలని బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బషీర్ బాగ్‌లోని టీయూడబ్ల్యూజే కార్యాలయ ఆడిటోరియంలో, తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన ఫోటో ప్రదర్శనను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించడం అంత సులభం కాదని ఆయన అన్నారు. తాను విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమ సమయంలో, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార, ప్రతిపక్షంలో ప్రత్యక్షంగా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నాం. ఆ ఫోటోలు చూస్తుంటే మన గతాన్ని గుర్తు చేస్తుంటాయి. మీ సమస్యలు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. మీ కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉండాలి. మీ ఫోటోలు చిరస్థాయిగా మిగులుతాయి. అవే మన జ్ఞాపకాలు అని పొన్నం తెలిపారు. నా గత ఫోటోలు ఫైల్ చేసుకుని సమీకరించ ఒకుంటానని, 1995 నుండి 30 సంవత్సరాలుగా ఉన్న ఫోటోలు ఉన్నాయని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట చరిత్రలో మరో మైలురాయి



యాదాద్రి భువనగిరి, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ ఆడిట్ నిర్వహించిన ఆలయంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చరిత్ర సృష్టించింది. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరాలను పంచుకున్నారు. స్వామివారి అన్నప్రసాదాల నాణ్యత, భక్తులకు కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు, సంతృప్తికరమైన దర్శన ఏర్పాట్లు, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పారదర్శక పరిపాలన వంటి అంశాలలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించడమే కాకుండా, సమగ్ర నిర్వహణలోనూ ఈ ఆలయం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కృషికి గుర్తింపుగా ఆలయానికి మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు (ISO 9001,ISO 22000 మొదలైనవి), గుడ్ గవర్నెన్స్ సర్టిఫికేషన్లు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇలాంటి విశిష్టతను సాధించినందుకు ఆలయ అధికారులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు, ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులను సచివాలయంలో కలిసిన ఫోటోలను మంత్రి కోమటిరెడ్డి షేర్ చేశారు.

## మరోసారి హీటెక్కిన జాతీయ రాజకీయాలు




మొదటి పేజీ తరువాయి

ఇండియా కూటమి కూడా కీలక నిర్ణయం తీసుకుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో ఇండియా కూటమి ఉండనున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి ప్రకటించింది. ఈ మేరకు ఇండియా కూటమి సమావేశం అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ప్రకటించారు.

**సుదర్శన్ రెడ్డి గురించి**

1946, జూలై 8న తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా, ఆకుల మైలారం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్‌లో చదువుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 1971లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1971 డిసెంబర్ 27న ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సివిల్, రాజ్యాంగ సంబంధిత కేసులను ప్రాక్టీస్ చేశారు. 1988లో హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్‌గా, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1993 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2007 జనవరి 12న భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2011 జూలై 8న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. 2013 మార్చిలో గోవా మొదటి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు, కానీ వ్యక్తిగత కారణాల వల్ల అదే సంవత్సరం అక్టోబర్‌లో రాజీనామా చేశారు.

## బ్లడ్ మనీపై ఉత్కంఠ



న్యూ ఢిల్లీ, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): కేరళ నర్సు నిమిషా ప్రియ మరణశిక్షను యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. కేరళ నర్సు ప్రాణాలు కాపాడటానికి ఆమె కుటుంబం, భారత ప్రభుత్వం, మత పెద్దలు, మరోవైపు ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ సైతం తీవ్ర కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సేవ్ నిమిష ప్రియ అంటూ కేఏపాల్ ఉద్యమం ప్రారంభించారు. ఈ మేరకు నర్సును కాపాడేందుకు ఉన్న ఒకే ఒక్క మార్గం దియా (బ్లడ్‌మనీ) నష్టపరిహారం కోసం విరాళాలు సేకరించడానికి ఆయన సిద్దమైనట్లు తెలుస్తోంది. నిమిషా ప్రియ హత్య చేసిన వ్యక్తి కుటుంబానికి బ్లడ్‌మనీ ద్వారా రూ.8.3 కోట్లు ఇచ్చి ఒప్పించేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన మంగళవారం ఢిల్లీలో ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేరళ నర్సు నిమిష ప్రియను రక్షించడానికి పిలుపునిచ్చారు. యెమెన్ జైలు నుంచి నిమిష ప్రియ నుంచి తనకు లేఖ వచ్చినట్లు కేఏపాల్ తెలిపారు. మేము 30 రోజుల్లో, సెప్టెంబర్ 20 నాటికి ఒక మిలియన్ డాలర్ల బ్లడ్ మనీని అందజేస్తాము, మీ కుటుంబ భద్రత రక్షణతో పాటు మీరు కోరుకున్న ఏ దేశంలోనైనా పౌరసత్వం నిర్ధారిస్తాము. అలాగే, యెమెన్ యుద్ధాన్ని పరిష్కరించి, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌తో దేశ అవసరాలను తీరుస్తాము. దయచేసి కరుణ చూపండి అంటూ బాధిత కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన భారత విదేశాంగ శాఖ బ్యాంకు ఖాతాకు విరాళాలు పంపించాలని పేర్కొన్నారు. కాగా, కేరళ నర్సును క్షమించేది లేదని, బ్లడ్ మనీ తీసుకోమని గతంలో హత్యకు గురైన వ్యక్తి సోదరుడు స్పష్టం చేశారు. తమ కుటుంబానికి న్యాయం జరగాలని, షరియా చట్టం ప్రకారం తమకు న్యాయం చేయాలని చేశారు. ప్రస్తుతం బాధిత కుటుంబం నష్టపరిహారంగా బ్లడ్‌మనీ స్వీకరిస్తారా? విషయంపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు తనను కాపాడాలని నిమిష ప్రియ అప్పీల్‌ను సుప్రీం కోర్టు స్వీకరించి, ఆగష్టు 22కు విచారణ వాయిదా వేసింది.

## ఆన్ లైన్ బెట్టింగ్ ఇకపై తీవ్ర నేరం




మొదటి పేజీ తరువాయి

తెలిపింది. ఆన్ లైన్ గేమింగ్ బిల్లును నేడు లోక్ సభలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు పగలు, రాత్రి తేడా లేకుండా 24 నాలుగు గంటలూ ఆన్‌లైన్ బెట్టింగ్‌గేమ్స్‌లో మునిగితేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్‌వేర్‌ఇంజినీర్లు, బ్యాంకర్లు అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. అయితే ఈ బెట్టింగ్ ఆడే ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇక తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై నిషేధమున్నా కొత్తగా రోజుకో 4 బెట్టింగ్ యాప్స్ పుట్టుకొస్తున్నాయి. యూట్యూబ్, సోషల్ మీడియా, వెబ్‌సైట్లు ఓపెన్‌చేయడమే ఆలస్యం బెట్టింగ్‌యాప్స్ యాడ్స్ కనిపిస్తున్నాయి. ఏదైనా పెద్ద ఘటన లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు లైట్ తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ఒక్కరే వివిధ పేర్లతో బిజినెస్‌నడిపిస్తున్నారు. కొత్త కస్టమర్లను పరిచయం చేసే రెగ్యులర్ కస్టమర్లకు డబ్బుల రూపంలో కమీషన్ ఇస్తుండడంతో ఒకరిద్వారా మరొకరు రోజుకు వందలు, వేల సంఖ్యలో కొత్తగా ఆన్‌లైన్‌బెట్టింగ్స్, గేమ్స్‌ఆడేందుకు రెడీ అవుతున్నారు.

## కాళేశ్వరం రిపోర్ట్‌పై హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ విషయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కమిషన్ రిపోర్టు తప్పుల తడకగా ఉందని హైకోర్టును కేసీఆర్ ఆశ్రయించారు. జస్టిస్ ఘోష్ నివేదికను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీష్‌రావు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కాగా, కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని సీఎం రేవంత్ చెప్పారు. అంతేకాదు కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు స్వీకరిస్తామని అన్నారు.

## యూరియా కేటాయింపునకు అంగీకరించిన కేంద్రం

హైదరాబాద్, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గత కొన్ని రోజులకు యూరియా కోసం తిప్పలు పడుతున్న రాష్ట్ర రైతులకు తీపి కబురు అందించింది. ఈ మేరకు యూరియా కేటాయింపునకు కేంద్రం అంగీకరించిందని మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపునకు కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపారు. గుజరాత్, కర్ణాటక నుంచి తక్షణమే తెలంగాణకు యూరియా తరలించాలని ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లో తెలంగాణకు యూరియా వస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. 50 వేల మెట్రిక్ టన్నులు తక్షణ కేటాయింపునకు కేంద్రం అంగీకారం ఇచ్చిందని మంత్రి ప్రకటించారు. కాగా, యూరియా సరఫరాపై మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీల ఆందోళన ఫలితంగా కేటాయింపునకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఆందోళనలో కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగం పట్ల వివక్ష చూపిస్తోందని ప్రియాంక గాంధీ అన్నారు. తెలంగాణ రైతాంగం హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. సభలో ఈ సమస్యపై మాట్లాడుతామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణమే తెలంగాణకు 3 లక్షల టన్నుల యూరియా సరఫరా చేయాలని సోమవారం కేంద్ర ఎరువుల, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు కాంగ్రెస్ ఎంపీలు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే.

## రామంతాపూర్ ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ

మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు పరిహారంపై ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. భద్రతా చర్యలపై విద్యుత్ శాఖను సైతం నివేదిక కోరింది. ఈనెల ఆగష్టు 22వ తేదీలోపు నివేదిక సమర్పించాలని టీఎస్ఎస్పీడీసీఎల్‌కు నోటీసులు జారీ చేసింది. కాగా, రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఇప్పటికే ప్రభుత్వం రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రథాన్ని లాగుతున్న సమయంలో విద్యుత్ తీగలు తగిలి నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

## క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగరంలో క్షీణిస్తోన్న శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఇవాళ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ మహానగర పరిధిలోన రెండు దారుణమైన నేరాలు జరిగాయని తెలిపారు. పట్టపగలే ఓ ప్రముఖ జ్యూవెలరీ షాపులో దోపిడీ దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించారని పేర్కొన్నారు. ఇక కూకట్‌పల్లి పరిధిలో 12 ఏళ్ల బాలిక దారుణ హత్యకు గురికావడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెరుగుతున్న నేరాల రేటు ప్రజల భద్రతను మరింత ప్రమాదంలో పడేస్తోందని కామెంట్ చేశారు. పౌరులకు భయం కాదు రక్షణ కావాలని అన్నారు. తెలంగాణ పోలీసులను రాజకీయ కక్షసాధింపు చర్యలకు ఉపయోగించడం, శాంతిభద్రతలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపకపోవడం వల్లే రాష్ట్రంలో ఈ పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ



మహబూబాబాద్ జిల్లా, ఆగస్ట్ 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా బి. రవి రాథోడ్ గూడూరు మండలం భూపతిపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించారు. ఈ సందర్బంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు, అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ముఖ్యంగా, తల్లీ-శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు వంటి అస%శీ%క్రమణ వ్యాధుల తనిఖీ, అలాగే నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యపథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది కృషిని అభినందిస్తూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, కాలానుగుణ వ్యాధులు సంక్రమించే సమయం కాబట్టి సిబ్బంది అందరూ అందుబాటులో వుండాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## ముందస్తుగా ప్రత్యేక హెలికాప్టర్ ను ఏర్పాటు చేయాలి

## బడే నాగజ్యోతి నియోజకవర్గ ఇంచార్జి



ములుగు, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో లోతట్టు ప్రాంతాలలో మరియు గోదావరి పరివారక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడన ధోరణి వల్ల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్వీయ నియంత్రణ పాటించాలని ఆమె కోరారు. వాతావరణ శాఖ సూచన మేరకు మృత్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని ఆమె తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ఆమె కోరారు. భారీ వర్షాలకు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ప్రభుత్వం ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలోని లోతట్టు మండలాలైన కన్నాయిగూడెం, ఏటురునాగారం మంగపేట, తాడ్వాయి, ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. జిల్లాలలో అవసరమైన చోట %చీణ=ఖీ, ూణ=ఖీ%, బృందాలను ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొండాయి, మల్యాల, పోయే బ్రిడ్జి గత ఏడాది వర్షాలు కురుస్తున్న సమయంలో భారీ వరదకు బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని ఇక్కడి శాసనసభ్యులు, మంత్రి సీతక్క అధికారంలో ఉండి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా బ్రిడ్జికి పరిష్కారం చూపకపోవడం, ఈ ప్రాంత ప్రజల ఓట్లు వేసుకొని ఇక్కడి ప్రజలను మోసం చేసినట్లేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా కొండాయి మల్యాల గ్రామాల ప్రజలకు వాగు దాటడం కోసం పడవలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న సందర్భంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి స్వీయ నియంత్రణ పాటించాలని ఆమె కోరారు.


# బడే నాగజ్యోతి గారి పరామర్శ...



ములుగు, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం వెంకటాపూర్ మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గోవిందు రాజ్ కుమార్ తండ్రి గోవిందు మొగిలికి గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా %చీూ=% హాస్పిటల్ కి వెళ్లి, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి పరామర్శించారు. అదేవిధంగా మంగపేట మండలానికి చెందిన ఆయుబ్ ఖాన్ కు హార్ట్ స్ట్రోక్ రాగా ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కి వెళ్లి అతనిని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, మహిళా జిల్లా నాయకురాలు ఇరుప విజయ, దూడబోయిన శ్రీనివాస్, గోవిందు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు

## ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి



ములుగు జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని వివరించారు. నేడు ములుగు డివిజన్ ను సందర్శించారు. ఈ సందర్భాంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు. కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని అన్నారు. మెన్, మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీం లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు . కొత్తగా నిర్మిస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తి చేయాలనీ అన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేస్తున్నారని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే TGNPDCL టోల్ ఫ్రీ నం.1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ మల్చూరు నాయక్ , ములుగు డి.ఈ పి. నాగేశ్వర రావు, డిఈ MRT &C సదానందం , ADE కంస్ట్రక్షన్ సందీప్ AEs తదితరులు పాల్గొన్నారు .

# ఫర్టిలైజర్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది జిల్లా వ్యాప్తంగా (18) మండలాలలో ఉన్న ఫర్టిలైజర్స్ షాపుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు, సూచనల ప్రకారం జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలనే ఉద్దేశంతో జిల్లా డిమాండ్కు అనుగుణంగా ఎన్నింటి ద్వారా తెప్పించడం జరుగుతుందని, ప్రస్తుతం ఫర్టిలైజర్స్ షాపులు, డీలర్లు, ఆగ్రోస్, వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీలలో కలిగిన నిలువలను వారు తనిఖీ చేశారు. రైతుకు అవసరం ఉన్న మేరకు యూరియాను సరఫరా చేయాలని సూచించారు. వారి యొక్క ఆధార్ కార్డు, పాసుబుక్కులు, వివరాల ప్రకారం ఇప్పటివరకు ఎంత తీసుకున్నారు ఇంకా ఎంత అవసరం ఉందనే అంశాలను తనిఖీ చేశారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మండలం లోని వివిధ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాద్ పట్టణంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, కేసముద్రం మండల కేంద్రంలోనీ ఆగ్రోస్, ఉప్పరపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర ప్రదేశాలలో అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించబడినందున వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని ఫర్టిలైజర్స్ షాపులను స్టాకు వివరాలను ఆన్లైన్ రిజిస్టర్ నమోదు వివరాలను తనిఖీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో ప్రస్తుతం ఉన్న యూరియా వివరాల నమోదును ప్రజలకు తెలియపరచాలని, నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, సూచించారు. మండలాల వారీగా వివిధ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అధికారుల వివరాలు.

# నలుగురి ప్రాణాలు కాబడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



తాడ్వాయి, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనలతో వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాబడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు. ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కాలువుపల్లి గ్రామంలో తేది.18/08/2025 సోమవారం పశువులను మేపుటకు వెళ్ళినటువంటి దుబారి రామయ్య, అలానే చేపలు పట్టుటకు వెళ్ళినటువంటి పి. సాయికిరణ్, రాజబాబు, పి. రాములు సాయంత్రం అయినా ఇంటికి రాకాపోవడంతో వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన

చెంది ఈక్రమంలో రామయ్య సోదరుడు స్థానిక తహసిల్దార్ సురేష్ బాబుకు చరవాణి ద్వారా సమాచారం అందించగా, సదరు తహసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం అందించి తగు సూచనలు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్టీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకొని, వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం వల్ల తాడు సాహయంతో వాగు దాటి మొదట పశువుల కాపరైనటువంటి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం జరిగింది. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి వెతుకుతూ ఉండగా చాపలు పట్టుటకు వెళ్లినటువంటి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఏఎస్ఐ సుధీర్, సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, చంద్ర, రమేష్, కానిస్టేబుల్ ఆనంద్, రమణమూర్తి, విశాల్ మరియు వారి బృందంతో పాటు తహసిల్దార్ సురేష్ బాబు, ఎం పి ఓ శ్రీధర్, డి ఈ ఈ సదయ్య, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఈ రాజ పాల్గొన్నారు.

# కళాకారులను ప్రోత్సహించాలి

## చుక్కరాం నరసయ్య



హనుమకొండ కేయు, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కళాకారులను ప్రోత్సహించాలని కళలను విస్మరించవద్దని ప్రజా వాగ్గేయకారుడు చుక్క రాంనర్సయ్య అన్నారు. మంగళవారం కేయూను సందర్శించిన ఆయన విద్యార్థి సంఘ నాయకులతో ముచ్చటించారు. యూనివర్సిటీలే ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాయని, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని నేర్పాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని, పేదల పక్షాన పోరాటాలు చేయాలని, సమాజంలో ఉన్న అసమాన తలను తొలగించడం కోసం నిరంతరం పని చేయాలని, కొన్ని అవకాశవాద రాజకీయ పార్టీలను విద్యార్థులను పావులుగా వాడుతున్నారని, వాటికి బలి కాకూడదని అన్నారు. సమాజాన్ని మేల్కొలిపే శక్తి పాటకు ఉందని, గ్రామీణ స్థాయిలో ఉండే కళాకారులకు ప్రభుత్వం గుర్తించి ఆదరించాలని, ప్రభుత్వ పథకాలను అందింపచేయాలని అన్నారు. అన్యాయాన్ని అవినీతిని ఎదిరించే వారిగా విద్యార్థులు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేయూ పరిశోధక విద్యార్థులు సంఘాల నాయకులు డి. తిరుపతి, కేతపాక ప్రసాద్, కే. తిరుపతి, సూర్య కిరణ్, నాగరాజు, ఓ.చిరంజీవి, కళాకారుడు ఎర్ర సూర్య లు పాల్గొన్నారు.

# భూభారతి దరకాస్తులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల రికార్డులను తనిఖీ చేశారు. మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించిన సదస్సులలో భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పర్యవేక్షణ చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహా ముత్తారం మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంగం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ అనూష, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జిల్లాలోని పలు పాఠశాలలు, ఆసుపత్రుల్లో ఆకస్మిక తనికులు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలు మరియు ఆసుపత్రిలను ప్రాంతీయ సమన్వయకర్త హరిసింగ్, అసిస్టెంట్ గిరిజన అభివృద్ధి అధికారి క్షేత్రీయ, బాలికా అభివృద్ధి అధికారి సుగుణ మరియు సంబంధిత వైద్య అధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

1. ఎస్టీ బాలుర హాస్టల్ గొల్లబుధరం
2. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలికల కాటారం
3. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలుర కాటారం
4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం
5. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర పెగసపల్లి

మరమ్మతులు, అసంపూర్ణ భవనాల మంజూరు, సమగ్ర మరమ్మతులు, స్టాక్‌ల సాధారణ తనిఖీ, రిజిస్టర్‌లు మరియు పనితీరు తనిఖీ చేయబడ్డాయి. స్టోర్ రూమ్‌తో పాటు ఆహారం, పారిశుధ్యం అన్నీ పరిశీలించి మరియు సంబంధిత ప్రిన్సిపాల్‌లు మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు నిర్వహణ, నాణ్యమైన ఆహారాన్ని అందించడంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ఎరువుల విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి

**ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందరాదు**

**రైతులకు యూరియా అందుబాటులో ఉంది**

**స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అంబిక సోనీ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ కరుణాకర్లతో తనిఖీ చేశారు. మండలంలోని పిఎసిఎస్, ఆగ్రోస్, ఓ పి సీఎంఎస్ కేంద్రాలను సందర్శించారు. విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. ప్రతి రైతుకు ఒకటి, లేదా రెండు బస్తాలు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా రెండు రోజులకోసారి వస్తుందని ఒకటి రెండు బస్తాల తర్వాత వారి విస్తీర్ణాన్ని బట్టి మళ్ళీ తీసుకోవచ్చు అని కలెక్టర్ రైతులకు తెలియజేశారు. మండలంలో ఇప్పటివరకు 850 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తదనంతరం అదే మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వాహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ను మందుల నిల్వ రిజిస్టర్ను పరిశీలించారు.

ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడుతూ కాన్పుల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ సాధారణ ప్రసవాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రగతి సాధించాలన్నారు. స్టోర్ రూమును సందర్శించి నిల్వ ఉన్న మందులను పరిశీలించారు. వైద్యులు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణాకర్ డాక్టర్లు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రజలు అధైర్య పడవద్దు

**మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని పోయి ఆదుకుంటాం**





ఏటూర్ నాగారం, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఉదయం 11 గంటలకు ఏటూర్ నాగారం మండలంలోని పలు గ్రామాలలో గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరి పంట, పత్తి, మొక్కజొన్న, బొబ్బర పంట పొలాలలో ఇసుక మెటల్ వేసిన దానిని అగ్రికల్చర్ అధికారులు ఏ ఈఓ రవీందర్, రాజకుమార్ తో పాటు చిటమట రఘు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. రైతులందరూ కూడా ఆదర్యపడవద్దని పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని పోయి రెవెన్యూ అధికారులతో అగ్రికల్చర్ అధికారులతో సర్వే చేయించి పంట నష్టాన్ని రైతులందరికీ అందే విధంగా చూస్తామని అన్నారు రైతులందరూ కూడా ఎవరు కూడా ఆధర్యపడవద్దని రానున్న రెండు మూడు రోజుల్లో ఇంకా భారీ వర్షాలు ఉన్నందున అందరు కూడా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అదేవిధంగా శివాపురం, గోగుపల్లి మధ్యలో ఉన్న నడుమ ఒర్రే రోడ్డు, జీడి వాగు , గోగుపల్లి టర్నింగ్ మీద డ్యామేజ్ అయింది, దానిని కూడా నాయకులు పరిశీలించడం జరిగింది అని తెలిపారు వెంటనే మంత్రి శ్రీతక్క దృష్టికి తీసుకొని పోయి రోడ్డు మరమ్మత్తులు చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కరలాలయ. ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు ఈసం నరసయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, కుంభం రాజేష్, ఠాగూర్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్కు తెలియజేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి





వరంగల్ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం

కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ మేనేజ్మెంట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు , యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూనియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్**

రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు.

అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

**సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన

కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు

# జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో రివ్యూ



జనగామ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): ఖరీఫ్, రబీ 2024-25 CMR డెలివరీ,రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత తదితర అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబందిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో మంగళవారం రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు, లేనిచో చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీసన్ కు సంబంధించి 18,055 మెట్రిక్ టన్నులు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందనీ అలాగే రబీ (యాసంగి) 2024-25 సీసన్ కు సంబంధించి 80,095 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. రైస్ మిల్లర్ యజమానులు సివిల్ సప్లై అధికారులు సమన్వయము గా పని చేసి టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశించారు. అనంతరం రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత పై సమీక్షిస్తూ వరి ధాన్యం కొనుగుళ్ళ అంచనాలకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, సరిపడా గొనె సంచులు, తేమ కొలిచే యంత్రాలు, తర్పలిన్లు, తదితరాలు డిమాండుకు తగినంతగా సమకూర్చుకోవాలని అధికారులను కోరారు. ధాన్యం అంచనాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్దంగా ఉండాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులు రానీయవద్దు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ సాగులో కావాల్సిన విత్తనాలు, యూరియా సహా ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఎసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం, మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా, ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియాతోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఎసిఎస్, మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంలో రైతుల వివరాలను త్వరగా నమోదు చేసి రైతులకు కావలసిన యూరియా సహా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను అందించాలన్నారు. బయోమెట్రిక్ సిగ్నల్స్ లేవనే కారణంగా రైతులకు ఇబ్బందులు రానీయవద్దని, బయోమెట్రిక్ సిగ్నల్స్ బాగుండే విధంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ సదానందం, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పెండెన్సీ పై సమీక్ష





వరంగల్ జిల్లా, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, వివిధ మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణిలు పాల్గొని భూభారతి దరఖాస్తుల పెండెన్సీ

పై సమీక్ష నిర్వహించడమైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓల పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్ల వద్ద పెండింగి కేసుల వివరాలు మరియు పెండెన్సికి గల కారణాల పై సమీక్ష నిర్వహించి వారం రోజుల్లో భూభారతి దరఖాస్తుల పరిష్కారంను పూర్తి చేయాలని, పరిష్కరించలేని దరఖాస్తుల వివరాల నివేదికలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో జాగ్రత్తలు వహించాల్సిందిగా సూచించారు. మండల తహసిల్దార్ల కార్యాలయాలలో విధిగా నిర్వహించవలసిన రిజిస్టర్లను తప్పనిసరి నిర్వహించడం పాటు బయోమెట్రిక్ అటెండెన్స్ , పర్సనల్ రిజిస్టర్, రికార్డ్ మెయింటెనెన్స్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసీల్దారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెంట్స్ వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, వివిధ మండలాలు తహసీల్దార్లు పాల్గొన్నారు.

# మహిళా భద్రత, జైలు సంస్కరణలపై కేంద్రం దృష్టి



న్యూ ఢిల్లీ, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుసహా 8 నగరాల్లో సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద మహిళల భద్రత కోసం పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఆయా రాష్ట్రాల్లో 33 వేల సీసీటీవీల ఏర్పాటుతోపాటు పింక్ టాయిలెట్లు, మహిళా పెట్రోల్ యూనిట్లు, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం నిర్భయ నిధి కింద రూ.2,840 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చ్ నాటికి ఆయా సౌకర్యాలన్నింటినీ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో మహిళా భద్రతా విభాగం అధికారులతో బండి సంజయ్ సమావేశమయ్యారు. క్రిమినల్ న్యాయవ్యవస్థలోని అన్ని ప్రధాన విభాగాలను (పోలీస్, జైలు, ఫోరెన్సిక్, ప్రాసిక్యూషన్, కోర్టులు) ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి సమగ్ర సమాచార మార్పిడి జరగడానికి రూపొందించిన సమగ్ర వ్యవస్థ ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0 తోపాటు, ఫోరెన్సిక్ సామర్థ్యాల ఆధునికీకరణ, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్ హాన్స్‌మెంట్ స్కీమ్, జైళ్ల ఆధునికీకరణ, సేఫ్ సిటీ ప్రాజెక్టులు, మహిళల భద్రత కింద అంబ్రెల్లా స్కీమ్, మహిళా సహాయక డెస్కులు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ వ్యవస్థల పనితీరు, కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళల భద్రత, సురక్షిత వాతావరణం కోసం అమలు చేస్తున్న పథకాలను, రూపొందించిన ప్రణాళికలను వివరిస్తూ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మహిళల కోసం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ లను ఏర్పాటు చేయడంతోపాటు ఏఐ, వాట్సాప్, చాటా బాట్ మొదలైన మల్టీ చానల్ సపోర్టు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా జాతీయ అత్యవసర నంబర్ - 112 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జైలు సంస్కరణల్లో భాగంగా హై సెక్యూరిటీ జైళ్ల నిర్మాణంతోపాటు పేద ఖైదీలకు సహాయ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. హై-సెక్యూరిటీ జైళ్ల నిర్మాణం కసం కేంద్రం రూ.950 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. సీసీటీవీలు, జామర్లు, స్కానర్లు వంటి అధునాతన సాంకేతికత సౌకర్యాలను ఆయా జైళ్లకు కల్పించడంతోపాటు పేద ఖైదీల సంక్షేమ పథకం కింద ఏటా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోని అన్ని జిల్లాల్లోనూ మానవ అక్రమ రవాణా నిరోధించేందుకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం బంగ్లాదేశ్, యూఏఈ, కంబోడియా, మయన్మార్‌సహా పలు దేశాలతో అంతర్జాతీయంగా ఒప్పందాలు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళల రక్షణ, సాయం కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. యాసిడ్ అటాక్ బాధితులకు రూ.1 లక్ష ప్రత్యేక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం కేంద్రం రూ.200 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 14,653 పోలీస్ స్టేషన్లలో మహిళా సహాయక డెస్కులను ఏర్పాటు చేశామని, దాదాపు 13,006 మహిళా అధికారిణులు ఈ సహాయ డెస్క్ లను నడిపిస్తున్నట్లు వివరించారు.

# జీఎస్టీపై కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ శ్లాబ్ రద్దు. మార్పు అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటోంది. ధరల తగ్గింపుపై కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని లేఖలో పేర్కొన్నారు. చేనేతపై, ఔషధాలపై, విద్య సంబంధిత ఫీజులపై జీఎస్టీని తొలగించాలని చెప్పారు. తెలంగాణలో చేనేతల సంక్షేమానికి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. కానీ, మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించిందని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా పన్నును 12 శాతం పెంచాలని ఆ తరువాత నిర్ణయించిందని గుర్తుచేశారు. ఆ సమయంలో దేశంలో అందరి కంటే ముందే తాము కేంద్రం నిర్ణయాన్ని తప్పుపడుతూ ప్రధానికి బహిరంగ లేఖ రాశామని అన్నారు. వ్యవసాయం తర్వాత లక్షలాది మందికి జీవనాధారంగా ఉన్న చేనేత రంగంపై పూర్తిగా పన్నును ఎత్తివేయాల్సింది పోయి పెంచుతారా అని ప్రశ్నించారు. చేనేత అనేది కేవలం వస్త్ర తయారీ రంగం మాత్రమే కాదు అది మన సాంస్కృతిక వారసత్వం. దానిపై పన్ను వేయడం అంటే మన సంస్కృతిని అవమానించడమే అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# అత్యంత అరుదైన "బ్లూ కలర్" మష్రూమ్

### న్యూజిలాండ్ కరెన్సీ $50 నోటుపై బ్లూ మష్రూమ్స్ బొమ్మ

### తెలంగాణలో కనుకొన్న ఈ మష్రూమ్



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 19 (తీన్మార్ న్యూస్): ప్రపంచంలో అత్యంత అరుదైన బ్లూ కలర్ మష్రూమ్ తెలంగాణలో బయటపడింది. రాష్ట్రంలోని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ అటవీ విభాగంలో ఈ అరుదైన పుట్టగొడుగును కనుక్కున్నారు. అత్యంత ఆకర్షణీయమైన ఈ శిలీంధ్రంను బ్లూ పింక్‌గిల్ అని పిలుస్తారు. ఇది న్యూజిలాండ్‌కు చెందిన ఒక ప్రత్యేక శిలీంధ్ర జాతి. అంతేకాదు న్యూజిలాండ్ దేశం కరెన్సీ $50 నోటుపై కూడా ఈ అందమైన బ్లూ మష్రూమ్స్ బొమ్మ ఉంటుంది. అక్కడి మావోరీ సంస్కృతిలో కూడా ఈ శిలీంధ్రానికి ప్రత్యేక స్థానం ఉంది. మనదేశంలోని పశ్చిమ కనుమల్లోని కదంబ రిజర్వ్ ఫారెస్టుతోపాటు మరికొన్ని దట్టమైన అడవుల్లో పెరుగుతుందని జంతుశాస్త్ర పరిశోధనవేత్తలు చెబుతున్నారు. దీనికి ఈ అరుదైన బ్లూ కలర్ అజులీన్ రంగు పిగ్మెంట్ల నుండి వస్తుంది. అయితే ఈ పుట్టగొడుగులు విషపూరితమా కాదా అనేది పూర్తిగా తెలియకపోయినా అటవీ అధికారులు మాత్రం దీనిని తినకపోవడమే మంచిదని సూచిస్తున్నారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం


### ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి




**హైదరాబాద్, ఆగష్టు 19:** ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి. హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, వె-ంమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ప్రత్యేక కమిటీ విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీలను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- వె-ంమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.

# విద్యా. ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు
- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**వికారాబాద్,ఆగష్టు19 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపీల ఆందోళన

### పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19:** తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలం టూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలం గాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరి యాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిప డ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించిం ది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు ఆవరణలో ఆందోళనకు దిగారు తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు చెప్పారు. మంగళవారం జీరో అవర్‌లో దీనిపై ప్రశ్నించనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.

# ఫలించిన తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడి.. కాంగ్రెస్ ఎంపీల పోరాటం!

### 50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించడానికి కేంద్రం హామీ

**హైదరాబాద్, ఆగస్టు 19:** తెలంగాణ ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను పరిష్కరించా లంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై చేసిన ఒత్తిడి.. కాంగ్రెస్ ఎంపీల పోరాటం ఫలించింది. తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపునకు కేంద్రం హామీ ఇచ్చింది. గుజరాత్, కర్ణాటక నుంచి తక్షణమే తెలంగాణకు యూరియా తరలించాలని ఆదేశాలిచ్చింది. కేంద్రం స్పందన నేపథ్యంలో ఇటు వారం రోజుల్లో తెలంగాణకు యూరియా వస్తుందన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంటు ఆవరణలో రెండు రోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. కేంద్రం తెలంగాణకు 8 లక్షల టన్నుల యూరియా ఇస్తామని చెప్పి, కేవలం 5 లక్షల 32 వేల టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల యూరియా ఇవ్వాల్సి ఉందని, ఈ కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# మద్యంమత్తులో ఆటో డ్రైవర్ దురాగతం

### తనిఖీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన డ్రైవర్

**ముంబై, ఆగస్ట్ 19:** మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగు చూసింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ డ్యూటీలో ఉన్న మహిళా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దాదాపు 120 మీటర్లు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన సతారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. సతారా నగరంలోని ఓ కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ఆటోని డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ భాగ్యశ్రీ జాదవ్ ఆపింది. అయితే, ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఫైన్ తప్పించుకునేందుకు ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఆటోకు అడ్డుపడింది. అయినా లెక్క చేయకుండా డ్రైవర్ ఆమెను ఢీకొట్టి అలాగే ఈడ్చుకుంటూ వెళ్లాడు. అప్రమత్తమైన స్థానికులు ఆటోను వెంబడించి ఆపారు. అనంతరం డ్రైవర్‌ను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్‌ను దేవరాజ్ కాలేగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# బ్రిటన్‌లో సిక్కుల ఊచకోత

**లండన్, ఆగస్ట్ 19:** బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# స్ట్రోక్ సంకేతం.. గుర్తించడం ఎలా?

గుండెపోటు.. ఈ మధ్య తరచుగా వినిపిస్తున్న మాట. ఒకప్పుడు 60 ఏండ్లు దాటిన వారిలోనే హృదయ సంబంధిత సమస్యల గురించి వినేవాళ్లం. కానీ కరోనా తరువాత యుక్త వయసు వారిలోనూ హృద్రోగ సమస్యలు, గుండెపోటు మరణాలనుచూస్తున్నాం. కారణాలేమైనా ఈ గుండెపోటు సమస్య అప్పటికప్పుడు రాదంటున్నారు వైద్యులు. తాను అలసిపోతున్న సంకేతాలను శరీరం ద్వారా మనకు 12 సంవత్సరాల ముందు నుంచే హెచ్చరిస్తుందని చెబుతున్నారు. పుష్కర కాలం కన్నా ముందు నుంచే శరీరం మనకిచ్చే సంకేతాలు ఏంటి? వాటిని గుర్తించడం ఎలా? గుండెపోటు రిస్క్‌ను ముందుగానే పసిగట్టడానికి ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి? ముందస్తు చికిత్సా పద్ధతులు ఏమున్నాయి? తదితర విషయాలు ఇవాళ్టి 'ఊపిరి'లో తెలుసుకుందాం..



శారీరక శ్రమ అనేది గుండెకు రక్షణ కల్పిస్తుంది. గతంలో మన పూర్వికులు నిరంతరం శారీరక శ్రమపైనే ఆధారపడి జీవించేవారు. అందుకే అప్పట్లో గుండెపోటు లాంటి సమస్యలు చాలా తక్కువ. ఒకవేళ వచ్చినా కూడా అది 60, 70 ఏండ్లు దాటిన వారిలో మాత్రమే చూసేవాళ్లం. కానీ, ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా చాలామంది హృద్రోగాలకు గురవుతున్నారు. అందుకు మన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులే ప్రధాన కారణం అని చెప్పాలి.

గతంలో రవాణా సదుపాయాలు అంతగా ఉండేవి కావు. అందువల్ల మన పెద్దలు పొరుగు ఊళ్లకు కూడా కాలినడకన వెళ్లేవాళ్లు. సైకిళ్ల మీద పదుల కిలోమీటర్లు ప్రయాణించేవారు. ఆడవాళ్లయితే దుస్తులు ఉతకడం, నీళ్లు చేదడం, పిండి రుబ్బడం లాంటి పనులన్నీ స్వయంగా చేసుకునేవారు. దీనివల్ల వాళ్లు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను శారీరక శ్రమ చేసేవారు. సమయానికి భోజనం తినేవారు. త్వరగా పడుకుని కంటినిండా నిద్ర పోయేవారు. తెల్లవారుజామునే లేచి పనుల్లో మునిగిపోయేవారు. మానసిక ఒత్తిళ్లు కూడా చాలా తక్కువగా ఉండేవి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కారణంగా.. ఏ సమస్య వచ్చినా ఒకరికొకరు అండగా నిలిచేవారు. దీంతో మానసిక సంఘర్షణ ఉండేది కాదు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. విద్యార్థి దశ నుంచే మానసికంగా, శారీరకంగా చాలామంది ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగరీత్యా ఉరుకులు, పరుగుల జీవనం గడపాల్సి వస్తున్నది. ఇవన్నీ మనిషి గుండెను బలహీనపరుస్తున్నాయి.

**మారిన ఆహారపు అలవాట్లు**

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చాలామంది పాటించడం లేదు. జంక్‌ఫుడ్‌కు ఎక్కువగా అలవాటు పడ్డారు. ఉద్యోగరీత్యా తీరిక లేక కొందరు, మారిన జీవన విధానానికి అలవాటుపడి మరికొందరు ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్, ఔట్‌సైడ్ ఫుడ్ తీసుకుంటున్నారు. దీని వల్ల చెడు కొవ్వు పెరిగి ఊబకాయం బారినపడుతున్నారు. అంతేకాదు ఆహారంలోని హానికారక రసాయనాలు, కలుషిత పదార్థాలు అనారోగ్యానికి దారితీస్తున్నాయి. ఊబకాయంతో మధుమేహం పలకరిస్తున్నది. ఈ రెండూ గుండెను బలహీనపరుస్తున్నాయి.

**ఇవే ఆ సంకేతాలు**

సాధారణంగా గుండెపోటు సంబంధిత సమస్యలు హఠాత్తుగా రావు. గుండెపోటుకు 12 సంవత్సరాల ముందే మన గుండె కొన్ని రకాల హెచ్చరికలు పంపుతుంది. ముఖ్యంగా చురుకుగా నడవలేకపోవడం, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటివి గతంలో లాగా చేయలేకపోవడం. ఉదాహరణకు 10 ఏండ్ల కిందట ఒక వ్యక్తి గంటలో 5 కిలోమీటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవగలిగి, పదేండ్ల తర్వాత అదే గంటలో 3 కిలోమీటర్లు నడవడానికే ఆపసోపాలు పడితే.. గుండె బలహీనం అవుతున్నట్టే అని గుర్తించాలి. వయసు పెరగడం వల్ల.. శరీరంలో సత్తువ తగ్గిందని చాలామంది ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటారు. అదే వాళ్ల కొంప ముంచుతుంది.

శాస్త్రీయంగా 18 నుంచి 60 ఏండ్ల వయసు వారు గంటకు 5 కిలోమీటర్లు చురుకుగా నడవగలగాలి. అలా నడవలేకపోతే వారిలో అనారోగ్య సమస్యలు దాగి ఉన్నట్లు అనుమానించాల్సిందే! అంటే ఒక వ్యక్తి 30 ఏండ్ల వయసులో గంటకు 5 కిలోమీటర్లు చురుకుగా నడిచినప్పుడు, 35 ఏండ్లప్పుడూ గంటలో 5 కిలోమీటర్లు నడవగలగాలి. అలా నడవలేకపోతే.. గుండె బలహీనపడుతున్నదని అనుమానించి, తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిది.

కొందరిలో వయసురీత్యా మోకాళ్ల నొప్పులతో పాటు ఊబకాయం లాంటి సమస్యల కారణంగా ఎవరైనా గతంలో లాగా చురుకుగా నడక లేదా ఇతర వ్యాయామం చేయలేకపోతే వారికి గుండెపోటు సంకేతాలు ఉన్నట్లు అనుమానించలేం. కానీ, వారికి మోకాళ్ల నొప్పులు, ఊబకాయం లాంటి వాటికి చికిత్స ఇచ్చిన తరువాత కూడా చురుకైన నడక లేదా వ్యాయామం చేయలేకపోతే మాత్రం అనుమానించాల్సిందే. అయితే గుండెపోటుకు 12 సంవత్సరాల ముందు నుంచే శరీరంలో సత్తువ తగ్గి, చురుకైన నడక, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటి వ్యాయామాలు చేయలేకపోతుంటారు. అంటే వ్యాయామం చేసేటప్పుడు, నడక సమయంలో అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని నిశితంగా గమనించి వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

**ఈ నియమాలు తప్పనిసరి**

శారీరక శ్రమ చేయక పోవడంతో ఊబకాయం, మధుమేహం రిస్క్ పెరుగుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం వారానికి 150 నిమిషాల పాటు కచ్చితంగా శారీరక శ్రమ చేయాలి. గంటకు ఐదు కిలోమీటర్లు నడవాలి. లేకపోతే అనారోగ్య సమస్యలు ఉన్నట్టే అని భావించాలి. వైద్యులను సంప్రదించాలి. 18 నుంచి 60ఏండ్ల వయసు వారికి ఈ నియమం వర్తిస్తుంది. బ్రిస్క్ వాకింగ్, స్విమ్మింగ్, వాకింగ్, రన్నింగ్, జిమ్ వంటివి వారంలో రెండుసార్లు 60 నుంచి 90 నిమిషాలు వరకు చేయాలి. వీటితోపాటు యోగాసనాలు రెగ్యులర్‌గా వేస్తూ ఉంటే మీ గుండె పదిలంగా ఉంటుంది.

**ఎంతసేపు అలా కూర్చోవడం?**

ఒకేచోట గంటల తరబడి కూర్చోవడం స్మోకింగ్‌తో సమానం. అంటే ధూమపానం వల్ల గుండెకు ఎంత హాని కలుగుతుందో, ఒకేచోట ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల కూడా అంతే ముప్పు కలుగుతుంది. డెస్క్ జాబ్‌ల వల్ల గంటల తరబడి కూర్చొని పనిచేయాల్సి వస్తున్నది. అయితే ఉద్యోగంలో అలా పనిచేయక తప్పని పరిస్థితి. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ సమస్యను నివారించవచ్చు. గంటల తరబడి ఒకేచోట కూర్చోకుండా మధ్యమధ్యలో లేచి అటూ ఇటూ తిరగడం లాంటివి చేయాలి. దీనివల్ల సమస్యను కొంతవరకు నివారించవచ్చు.

# ప్రతి పది మంది భారతీయ మహిళల్లో ఆరుగురు ప్రమాదంలో..!

## అనీమియా పెరుగుతుండడంపై నిపుణుల ఆందోళన..!

ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవిధంగా 15-19 ఏళ్ల యవతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.



**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ B12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

మాంసహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

# కొవ్వు కరిగేందుకు ఏడు చిట్కాలు



మన శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకునేందుకు మొదటగా అందరూ ఎంచుకునే మార్గం రన్నింగ్. లేదంటే జిమ్‌లో కసరత్తులు చేయడం. అయితే మనకు బాగా తెలిసిన ఇవి మాత్రమే కాదు, మరికొన్ని చిట్కాలు మన శరీరాన్ని ప్రతిరోజూ కొవ్వును కరిగించే యంత్రంగా మారుస్తాయి. అవేంటంటే..

**7-9 గంటల నిద్ర:**

సరిపడా నిద్రలేకపోవడం వల్ల మన జీవక్రియ 20-30శాతానికి తగ్గిపోతుంది. దాంతోపాటు కొవ్వును నిల్వచేసే హార్మోన్లు పెరిగిపోతాయి. అందుకే కండరాలు బలంగా మారేందుకు, కొవ్వు పేరుకుపోకుండా ఉండేందుకు ప్రతిరోజు 7 నుంచి 9 గంటల నిద్ర తప్పనిసరి.

**8వేల అడుగులు:**

ప్రతిరోజు 8000 అడుగులు ప్రశాంతంగా నడవడం వల్ల ఒత్తిడి లేకుండానే కొవ్వు కరుగుతుంది. అంటే ఈ నడకలో మరీ వేగం అక్కర్లేదన్నమాట.

**3-4 సార్లు వెయిట్ ట్రైనింగ్:**

కండరాలు బలంగా ఉండేందుకు వారంలో 3-4సార్లు వెయిట్ ట్రైనింగ్ చేయడం వల్ల మనం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా కేలరీలు ఖర్చవుతాయి. ఇది జీవక్రియకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.

**ప్రొటీన్ ఫుడ్:**

మనం ప్రతిరోజు ప్రొటీన్లు అధికంగా ఉండే భోజనాన్ని తీసుకోవాలి. ప్రొటీన్లలో 30శాతం కేలరీలు జీవక్రియలోనే ఖర్చవుతాయి. ఇవ్వి కొవ్వును కరిగించేందుకు ఉపయోగకరంగా ఉంటాయి.

**నీళ్లు తాగండి:**

భోజనం చేసేముందు నీళ్లు తాగడం వల్ల జీవక్రియ 30శాతం పెరుగుతుంది. దీనివల్ల అతిగా తినకుండా ఆకలి అదుపులో ఉంటుంది.

**ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్:**

పది గంటల కాల వ్యవధిలో భోజనాలను పూర్తి చేయడం వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. దీనివల్ల కొవ్వు ఆక్సీకరణం జరిగి రోజంతా శక్తి సమతులంగా ఉంటుంది.


**చల్లటి నీటితో స్నానం:**

చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల శరీరంలో బ్రౌన్ ఫ్యాట్ యాక్టివేట్ అవుతుంది. ఫలితంగా కొన్ని గంటల పాటు కేలరీలు కరుగుతాయి.

# మనిషి శరీరంలో 'రెండవ గుండె' ఏదో మీకు తెలుసా?

ఆధునిక శాస్త్రం పురోగతి సాధించి చికిత్స లేని వ్యాధులను నయం చేసే మార్గాలను కనుగొన్నప్పటికీ, ఆయుర్వేద వైద్యానికి డిమాండ్ తగ్గట్లేదు. అల్లోపతి వైద్యం ద్వారా నయం చేయలని ఎన్నో వ్యాధులకు ఆయుర్వేద చికిత్స సంజీవనిలా పనిచేస్తోంది. ఇక, డీటాక్సిఫికేషన్ విషయానికి వస్తే.. ఈ సమస్యకు పరిష్కారం మన శరీరంలోని కాళ్లే అని ఆయుర్వేదం చెబుతోంది. వీటిని 'రెండవ గుండె' అని పిలుస్తారు. సైన్స్ ప్రకారం 'సోలియస్ కండరం' అని వ్యవహరిస్తారు. ఆయుర్వేదం దీనిని మన శరీర సహజ నిర్విషీకరణ వ్యవస్థగా వర్గీకరిస్తుంది.

తప్పుడు ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ధూమపానం, మద్యపానం, తక్కువ శారీరక శ్రమ ఇవన్నీ ప్రజల మనస్సు, శరీరంపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా మధుమేహం, థైరాయిడ్, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన వ్యాధులు చుట్టుముట్టవచ్చు. ఈ జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి శరీరాన్ని డీటాక్స్ చేయడం. అంటే శరీరం అంతర్గతంగా పేరుకుపోయిన మలినాలనుశుభ్రపరచడం. శరీరంలో పేరుకుపోయిన మురికిని తొలగించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. ఇందుకు చక్కటి పరిష్కారం మన శరీరంలోనే ఉంది. అవే కాళ్లు.



**'రెండవ గుండె'ఎక్కడ ఉంది?**

శరీరంలోని కాఫ్ మజిల్స్‌నే రెండవ గుండెగా పిలుస్తారు, ముఖ్యంగా సోలియస్ కండరం. కాఫ్ కండరం గుండె వైపు సిరలకు రక్తాన్ని పంప్ చేయడానికి ఉపయోగపడటం వల్ల ఈ పేరొచ్చింది. మన ఇతర కండరాల మాదిరిగా కాకుండా సోలియస్ కండరం తేలికగా అలసిపోదు. నిలబడి ఉన్నప్పుడు కూడా ఇది నిరంతరం పనిచేస్తుంది. మనం మన కాళ్ళను కదిలించిన ప్రతిసారీ ముఖ్యంగా మనం నేలపై నడుస్తున్నప్పుడు, సున్నితమైన కదలికలు చేసినా సోలియస్ కండరం సక్రియం అవుతుంది. ఇది గుండెకి పంపులా పనిచేస్తుంది. రక్తం, శోషరస ద్రవాన్ని హృదయాన్ని సరఫరా చేస్తుంది.

**ఎందుకు ముఖ్యమైనది?**

ఇది మన శక్తిని పెంచుతుంది. శారీరక అలసటను తగ్గిస్తుంది.
మొత్తం హృదయ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.
మన శరీరం నుండి విషాన్ని బయటకు పంపుతుంది.
దిగువ అవయవాలలో రక్తం స్తబ్దతను నివారిస్తుంది.

ఆయుర్వేదం ప్రకారం, వాత దోషాన్ని ప్రాణ, ఉదాన, సమాన, వ్యాన, అపాన అనే ఐదు రకాలుగా విభజించారు. వ్యాన వాయు మన శరీరంలో రక్త ప్రసరణను, శరీరం అంతటా శక్తి, శోషరస ప్రవాహాన్ని, హృదయ స్పందన, నాడీ వ్యవస్థ, కండరాలు, కీళ్ల కదలికలు, కణ వ్యర్థాల తొలగింపు, పోషకాలు, ఆక్సిజన్ పంపిణీ వంటి అనేక విధులను నిర్వహిస్తుంది. ఈ పనులన్నింటిలో సోలియస్ కండరందే కీలక పాత్ర. అందుకే తరచూ చెప్పులు లేకుండా గడ్డిపై నడవడం, కాళ్లను స్ట్రెచింగ్ చేయడం, కాళ్ళకు నూనె రాసి మర్దనా చేయడం, తడసానా, వృక్షాసనం వంటి యోగా భంగిమలు క్రమం తప్పకుండా చేయాలి.



# తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

## శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి
## వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక
## ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన



ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయర‌గా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు. ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది.

ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

### శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు : అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు

టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి? మీరే చెప్పండి? ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. సెలెక్షన్ కమిటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# 2024 ఫైనల్లో బౌండరీ రోప్ జరిపారు

### అంబటి రాయుడు సంచలన ఆరోపణలు



గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ స్టన్నింగ్ క్యాచ్‌తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. అయితే బౌండరీ లైన్‌పై సూర్య పట్టిన మ్యాచ్ విన్నింగ్ క్యాచ్‌పై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అది క్లియర్ సిక్స్ అని కొందరంటే.. ఔట్ అని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు బౌండరీ రోప్ జరిపారని ఆరోపించారు. సరిగ్గా ఏడాది తర్వాత ఈ క్యాచ్ వెనుక ఉన్న మిస్టరీని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు. ఆ ఫైనల్ మ్యాచ్‌కు అంబటి రాయుడు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సూర్య క్యాచ్‌పై రాయుడు స్పందించాడు. కామెంటేటర్ల సౌకర్యం కోసం బ్రాడ్ కాస్టర్స్ సిబ్బంది బౌండరీ లైన్ జరిపారని చెప్పాడు.'ఆ ఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్ల సౌకర్యం కోసం బౌండరీ రోప్‌ను వెనక్కి జరిపి ఒక కుర్చీ, స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యేముందు కుర్చీ, స్క్రీన్ తీసేసిన సిబ్బంది రోప్‌ను తిరిగి సెట్ చేయడం మర్చిపోయారు. అలా ఎవరికి తెలియకుండానే బౌండరీ సైజ్ పెరిగిపోయింది. ఈ విషయాన్ని మేం కామెంట్రీ బాక్స్ నుంచి గమనించాం. అదంతా దేవుడి ప్లాన్‌లా అనిపించింది.

బౌండరీ లైన్ జరపకుండా ఉంచితే మాత్రం సూర్య పట్టిన ఆ క్యాచ్ సిక్స్ అయ్యేదా? అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే సూర్య ఇంకాస్త ముందు నుంచి పరుగెత్తి క్యాచ్ పట్టేవాడేమో. ఏది ఏమైనా సూర్య పట్టిన క్యాచ్ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అది క్లియర్ క్యాచ్. ఆ రోజు లక్ భారత్‌వైపు ఉంది.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ విజయానంతరం వివాదాస్పదంగా మారిన ఈ క్యాచ్‌పై రాయుడి మాటలతో క్లారిటీ వచ్చేసింది. డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను సూర్య బౌండరీ లైన్‌పై అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పింది.

#### భారత క్రికెట్‌లో కోహ్లీది మరో స్థాయి!

భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఒక అసాధారణ వ్యక్తిత్వమని, ఒక అద్భుతమని మాజీ టీమ్?ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. విరాట్? కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్‌నెస్ అదనపు బలమని అతడు కొనియాడాడు. ఈ మేరకు పాడ్?కాస్ట్?లో పలు వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియా కోసం ఎంతో చేశాడు. అతడిలా మరెవ్వరూ చేయలేదు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్‌నెస్ అతడి సొంతం. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్‌కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్‌నెస్ విషయంలో అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్‌నెస్‌లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది. టాలెంట్ ఉన్న ప్రతి ఆటగాడికి ఫిట్‌నెస్‌ను జోడించడం ద్వారా టీమ్? ఇండియా నాణ్యత మరింత మెరుగైంది" అని అన్నాడు. కోహ్లీని ప్రశంసించిన రాయుడు, అతని టెస్టు రిటైర్మెంట్‌పై మాత్రం నిరాశ వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవడం చాలా తొందరపాటు నిర్ణయం. అతడు కచ్చితంగా ఇంకా ఆడాల్సింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు ఉండాల్సింది. ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఫిట్‌నెస్ పరంగా చూసుకుంటే టీమ్? ఇండియాలో సగం మంది ఆటగాళ్లు కూడా అతడంత ఫిట్‌గా లేరు" అని రాయుడు తెలిపాడు. అదే సమయంలో, కోహ్లీ వ్యక్తిగత ఆనందమే తాను కూడా కోరుకుంటున్నానని తెలిపాడు. "కొన్నిసార్లు ప్రజలు భావిస్తారు, వందల సెంచరీలు కొట్టాడని, కోట్ల రూపాయలు సంపాదించాడని అందుకే సంతోషంగా ఉంటాడని. కానీ నిజంగా మనసారా సంతోషంగా ఉండటం వేరే విషయం. నేను కోరుకునేది అతడు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మాత్రమే" అని తెలిపాడు. అంబటి రాయుడు తన కెరీర్‌లో ఎక్కువ భాగం విరాట్ కెప్టెన్సీ కిందే ఆడారు. 55 వన్డేలు, ఆరు టీ20లు ఆడిన రాయుడు, చెన్నై సూపర్ కింగ్స్ , ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. అందుకే కోహ్లీపై ఆయన కామెంట్స్?కు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

# షఫాలీ వర్మకు దక్కని అవకాశం

### వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ



ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా A జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్–బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్ గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.

రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారే.

ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘారే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు.

ఆస్ట్రేలియా సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.


# సెంచరీతో తొడగొట్టిన పృథ్వీ షా



బీసీసీఐ వద్దని పక్క పెట్టినా.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు మాకొద్దంటూ తప్పించినా.. పృథ్వీ షా మాత్రం క్రికెట్‌లో ఎక్కడో ఒక చోట రాణించాలని కోరుకుంటూనే ఉన్నాడు. తన సత్తా చాటాలని తెగ ఆరాటపడుతున్నాడు. ఇప్పటికే తన సొంత రాష్ట్రం ముంబైను వదిలేసిన షా.. మహారాష్ట్ర తరఫున బరిలోకి దిగాడు. అయితే, ఈ మార్పు తనకు కలిపి వచ్చింది. బుచ్చిబాబు ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున పృథ్వీ షా అద్భుతమైన సెంచరీ సాధించాడు. షా తొలిసారి మహారాష్ట్ర జట్టు తరఫున ఒక మ్యాచ్ ఆడాడు. అతను తన తొలి మ్యాచ్‌లోనే అద్భుతాలు చేశాడు. ఛత్తీస్‌గఢ్‌పై షా 111 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో షా 141 బంతులు ఆడాడు. అతని స్ట్రైక్ రేట్ 78 కంటే ఎక్కువగా ఉంది. అతను ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. క్లిష్ట సమయంలో సెంచరీ చేయడం వల్ల పృథ్వీ షా ఇన్నింగ్స్ కూడా అద్భుతంగా ఉంది. మహారాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ పేక మేడల్లా పడిపోతున్నప్పుడు, షా దూకుడుగా బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లను వెనక్కి నెట్టాడు. మహారాష్ట్ర కేవలం 86 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఐదుగురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లో నలుగురు 10, 4, 1, 0 మాత్రమే సాధించగలిగారు. రుతురాజ్ గైక్వాడ్ కూడా కేవలం 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కానీ, షా దూకుడుగా బ్యాటింగ్ చేయడం ద్వారా మహారాష్ట్రను ఆటలో నిలబెట్టాడు. షా ఔట్ అయినప్పుడు, మహారాష్ట్ర స్కోరు 166 పరుగులు. అందులో అతని సహకారం 111 పరుగులు. పృథ్వీ షా ఇటీవల ముంబై దేశీయ జట్టును విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతో అతను రంజీ ట్రోఫీ నుంచి తొలగించబడ్డాడు. ఆ తర్వాత, షా ఒక కీలక నిర్ణయం తీసుకొని మహారాష్ట్ర జట్టులో చేరాడు. మొదటి మ్యాచ్‌లోనే తన క్లాస్‌ని చూపించాడు. పృథ్వీ షా పెద్ద లక్ష్యం టీమ్ ఇండియాకు తిరిగి రావడమే. అతను చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను అలాంటి ఇన్నింగ్స్‌లు ఆడటం కొనసాగిస్తే, సెలెక్టర్లు అతన్ని మళ్ళీ ఎంపిక చేసుకోవడం తప్పనిసరి అవుతుంది.

# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. హెంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.








# థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు


## నటి శృతి హాసన్ కామెంట్స్

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

# థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.



# అనసూయ మేడం ఖాళీగా ఏం లేదట..!

జబర్దస్త్ కామెడీ షో తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ముద్దుగుమ్మ అనసూయ. చాలా తక్కువ సమయంలోనే హీరోయిన్స్ రేంజ్‌లో అనసూయకు గుర్తింపు దక్కింది. ఒక యాంకర్‌గా ఎప్పుడూ, ఎవరికీ రాని గుర్తింపును అనసూయ దక్కించుకుంది. జబర్దస్త్ షో లో యాంకరింగ్ చేసినందుకు గాను అనసూయ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించిన అనసూయ మరే సినిమాతోనూ ఈ ఏడాదిలో వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది పుష్ప 2 సినిమాలో కనిపించింది. పుష్ప 1 సినిమాలోని పాత్రతో పోల్చితే పుష్ప 2 లో అనసూయ పాత్ర పరిధి తగ్గిందని, అంతే కాకుండా స్క్రీన్ ప్రజెన్స్ చాలా వరకు తగ్గిందని ఆమె అభిమానులు అనుకున్నారు. అయినా కూడా పుష్ప తర్వాత అనసూయ రేంజ్ మరింతగా పెరుగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. సుకుమార్ అంతకు ముందు రంగస్థలం సినిమాలో ఈమెకు రంగమ్మత్త పాత్ర ఇవ్వడం ద్వారా ఒక్కసారిగా స్టార్‌ను చేశాడు. ఆ పాత్ర వల్లే అనసూయకు టాలీవుడ్‌లో పదుల సంఖ్యలో సినిమా ఆఫర్లు వచ్చాయి అనేది చాలా మంది చెప్పుకునే విషయం. రంగమ్మత్త వంటి పాత్రలను చేయాలని ఆశ పడుతున్న అనసూయకు పెద్దగా ఆఫర్లు రావడం లేదు అనేది చాలా మంది అభిప్రాయం. యాంకర్‌గా చాలా మంచి పేరు దక్కించుకున్న అనసూయ గత రెండేళ్లుగా పెద్ద సినిమాలు చేయడం లేదని, ప్రస్తుతం ఆమె చేతిలో సినిమాలు ఏమీ లేవనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అనసూయ సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. అనసూయ మేడం సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లు ఖాళీగా ఏమీ లేదని, ఆమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్నే ఉందని అన్నారు. ప్రస్తుతం ఈమె ఫ్లాష్ బ్యాక్, వోల్ఫ్ సినిమాల్లో నటిస్తుంది. ఆ సినిమాలు మాత్రమే కాకుండా ఆకష్ పూరి హీరోగా రూపొందుతున్న తల్వార్ అనే సినిమాలో కీలక పాత్రలో అనసూయ నటిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు ఆ పాత్రకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ తల్వార్‌లో అనసూయ కీలక పాత్ర అని మాత్రం టాక్ వినిపిస్తుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463